అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 17 మార్చి 2023

ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఇంటర్వ్యూ

నవతెలంగాణ -నేరేడుచర్ల

ముస్లిం మైనార్టీ యువత అభివృద్ధికోసం ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలకు లబ్దిదారుల ఇంటర్వ్యూ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. .మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎస్బిఐ ఆంధ్ర బ్యాంక్, ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధికారులు లబ్దిదారులను ఇంటర్వ్యూ చేశారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు నెల క్రితం దరఖాస్తులు స్వీకరించగానేడు ఇంటర్వ్యూకు 41 మంది హాజరయ్యారని చెప్పారు. మొత్తం యూనిట్లు నాలుగు అని లక్ష రూపాయలు యూనిట్లు రెండురెండు లక్షల యూనిట్లు రెండు అని చెప్పారు. లక్ష రూపాయల యూనిట్ కు 60,000 మాఫీ అవుతుందని, రెండు లక్షల యూనిట్ కు 40 వేలు మాఫీ అవుతుందని చెప్పారు.ఇంటర్వ్యూలో మేనేజర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

నవతెలంగాణ- తుంగతుర్తి

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో 58 రోజులు ఉపవాసముండి, ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు బండారు వీణ వినయ్, సీనియర్ సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి వెంకన్న,ఆర్యవైశ్య భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్,ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి,బిక్షం, శ్రీహరి,ఉపాధ్యక్షులు గోపారపు సత్యనారాయణ, బండారు నాగన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వర్షం..బీభత్సం

- రాలిన బత్తాయి,తడిసి ముద్దైన మిర్చి
- దెబ్బతిన్న ఇండ్ల పైకప్పులు
- మిర్యాలగూడలో పిడుగుపాటు
- ఉరుములు , మెరుపులతోకూడిన భారీ వర్షం
- నాంపల్లిలో పడిన రాళ్ల వాన



వాతావరణ శాఖమార్చి 15, 16, 17, 18 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయని ముందే వెల్లడించింది. ఉరుములు మెరుపులతో వర్షాలు పడతాయని సూచన చేశారు. గురువారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు కూరిసిన వడగండ్ల వనకు నల్లగొండ జిల్లాలో పలుమండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

నవతెలంగాణ-నాంపల్లి





ఆరుగాలం, అహర్నిషలు కష్టపడి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికి పంట అందే సమయానికి వర్షం సృష్టించిన బీభత్సం రైతులకు విషాదాన్ని మిగిల్చింది. గురువారం సాయంత్రం సుమారు అరగంట సేపు ఉరుములు, మెరుపులతో, గాలి దుమారంతో కురిసిన రాళ్లవాన వల్ల నాంపల్లి మండలంలో చాలా చోట్ల రైతులకు అపార నష్టం జరిగింది.

నాంపల్లి మండల కేంద్రానికి చెందిన దోనాల శేఖర్ అనే రైతు ఇదే గ్రామంలో మూడు ఎకరాల భూమి కౌలుకు తీసుకుని 1,50,000 పైగా ఖర్చు చేసి టమాటా తోటను పెట్టారు. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తుందన్న సంతోషంలో రైతు ఉండగా గురువారం సాయంత్రం కురిసిన అకాల రాళ్ల వర్షానికి టమాటా చెట్లు మొత్తం విరిగిపోయి పూత, పిందె పూర్తిగా రాలిపోయి ఎందుకు పనికి రాకుండా పోయిందని రైతు కన్నీరు పెట్టుకున్నారు. అదేవిధంగా మండలంలోని జాన్ తండా గ్రామపంచాయతీ లోని దొరోనిగడ్డకు చెందిన మెగా వత్ పర్శ, మెగావత్ నరేష్‌లు తమ సొంత గ్రామంలో మూడు ఎకరాలు, నాంపల్లి మండల కేంద్రంలో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని మిరప



పంటను వేశారు. పంట రెండు రోజుల్లో కోయడానికి అన్ని సంసిద్ధం చేసుకున్నారు. ఇంతలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పంట మొత్తం నేలరాలి మిరప పండ్లు పగిలిపోవడం జరిగింది. 15 లక్షల రూపాయల వరకు పెట్టుబడి నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ తను భారీగా అప్పుల పాలు కావడం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీటి పర్యంతమై వేడుకుంటున్నాడు.

పెద్దాపురం గ్రామపంచాయతీలోని బోయగూడానికి చెందిన సుధనబోయిన రమేష్ అనే రైతు చేతికి వచ్చిన పుచ్చకాయ పంట రాళ్ల వానతో మొత్తం కాయలు పగిలిపోయి ధ్వంసం అయినాయని, పూత పిందే దశలో ఉన్న దోస పంట పూర్తిగా పనికిరాకుండా పోయిందని తెలిపారు. పొట్ట దశలో ఉన్న వరి పంట గాలి, రాళ్లవానకు ధ్వంసం అయినాయని తీవ్ర నష్టం వాటిల్లిందని తెలియజేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని నష్టపోయిన రైతులు వేడుకుంటున్నారు.

పెద్దవూర : అల్పపీడన ద్రోణి ప్రభావంతో గురువారం పెద్దవూర మండలంలో ఒక గంట పాటు భారీ వర్షంపాతం నమోదైంది. మండలంలో మిర్చి పంటకోసి కల్లాలలో ఎండబెట్టారు. చాలా వరకు ఆరబెట్టిన మిర్చి తడిసిపోయినట్లు తెలుస్తుంది. చేతికి వచ్చిన మిర్చి పంటను కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. రైతులకు సమయానికి పట్టాలు లేకపోవడంతో మిర్చి తడిసిపోయిందని ఆందోళన చెందుతున్నారు.

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాలలో గురువారం మధ్యాహ్నం మొదలుకొని రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. వర్షం దాటికి గ్రామాలన్నీ అతలాకుతులమయ్యాయి. పొట్ట కొచ్చిన వరిసేను, నిమ్మ, మామిడి, బత్తాయి, తోటలకు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. ఈ ఏడాది పత్తితో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న రైతు, వడగండ్ల వాన తెచ్చిన నష్టాన్ని చూసి కన్నీరు మున్నీరవుతున్నాడు.ఈదురు గాలులతో కొన్ని ఇంటి పైకప్పులు సైతం ఎగిరిపోయాయి. చెట్లు నేలకొరిగాయి. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందిన గంటా శ్రవణ్‌రెడ్డి ఇంటిలో గురువారం సాయంత్రం పిడుగు పడింది. ఉరుముల మెరుపులతో పిడుగుపాటు జరగడంతో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయి ఫర్నిచర్ దగ్ధమైంది. సుమారుగా 9 లక్షల ఆస్తి నష్టం జరిగింది. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఆగ్రోస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పి వెంకటగిరి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, సీఐ రాఘవేందర్లు సందర్శించి వివరాలు సేకరించారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరోజమ్మ తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శశిధర్ విద్యార్థినులకు వైద్య



పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. రూ.15,98,945 విలువైన స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, హార్లిక్స్ ప్యాకెట్లు, షు, సాక్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, వైద్యబృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బునాదిగాని కాలువ ద్వారా సాగునీరు అందిస్తా

- ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

బునాదిగాని కాలువ పనులను త్వరగా పూర్తి చేసి ఆత్మకూర్, మోటకొండూర్ మండలాల ప్రజలకు త్వరలోనేసాగునీరు అందిస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. రీచ్‌త్రీలో బునాదిగాని కాలువ పనులు అసంపూర్తిగా ఉండగా స్థానిక ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో చేపట్టిన నిర్మాణ పనులను, గురువారం మండలంలో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో బునాది గాని కాలువ నిర్మాణం పనులను కాంట్రాక్టర్లు నామమాత్రంగా నిర్వహించి నిధులను జమ చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలోని ధర్మారెడ్డి పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువల మరుమత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన నిధులను మంజూరు చేసిందని తెలిపారు. కరోనా సందర్భంగా ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ఆలస్యం జరగడంతో కాంట్రాక్టర్లు కాలువ నిర్మాణ పనులను నిర్వీర్యం చేశారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు 2018 ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీని నెరవేర్చుట కోసం తన సొంత డబ్బులతో కాలువ నిర్మాణ పనులను చేపట్టామని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ ఎంపిటిసి యాస కవిత సర్పంచ్ కోల సత్తయ్య రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్లు బీసు ధనలక్ష్మి ,కోరే బిక్షపతి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రా రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ మండల నాయకులు కే భాను ప్రకాష్, కే వెంకన్న ,ఎస్ అరుణ ,టి లక్ష్మి, వెంకన్న అబ్బాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ -అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం మూసీ వాగు నుండి ఇసుక అనుమతి పేరుతో అక్రమంగా రవాణా చేయడాన్ని నిరసిస్తూ గురువారం గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు మూసీ వాగు వద్ద రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, గ్రామస్తులు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జి కిందనే గుంతలు తొవ్వి ఇసుకను అక్రమంగా తోడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ వాగు నుండి ఇసుక రవాణాను రాత్రి వేళలో కూడా పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్నారన్నారు దీనివల్ల బోర్లు అడుగంటిపోయాయన్నారు. వెంటనే అధికారులు మూసీ వాగు నుండి ఎటువంటి ఇసుకను రవాణా నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ధర్నా నిర్వహిస్తున్న వద్దకు పోలీసులు చేరుకుని హైవే రహదారిపై ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని పక్కకు పిలిచి సంబంధిత అధికారులకు తెలియజేసి



ఇసుక అక్రమ రవాణాను జరగకుండా చూస్తామన్నాని నచ్చజెప్పారు.

ఎమ్మెల్సీ కవిత విషయంలో ...

పరిధిని మించి ప్రవర్తిస్తున్న ఈడీ

- చట్ట ప్రకారం విచారణ జరుగడం లేదు
- మహిళను రాత్రి వరకు విచారిస్తామంటే అది వేధించడమే, రాజకీయ కక్ష సాధింపే,
- ప్రజా కోర్టులోనే బీజేపీకి బుద్ధి చెప్తాం
- మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత విషయంలో ఈడీ పరిధిని మించి ప్రవర్తిస్తోందని, చట్ట ప్రకారం విచారణ జరుగడం లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు. మహిళను రాత్రి వరకు విచారిస్తాం అంటే అది ముమ్మాటికీ వేధించడమే, రాజకీయ కక్ష్య సాధింపు చర్య నే అని అన్నారు.బిజెపి పార్టీ నాయకుల ఆలోచనలు, స్టేట్ మెంట్ ఆధారంగానే ఈ.డి పనిచేస్తుంది అని విమర్శించారు.విచారణ సంస్థల పేరుతో బిజెపి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గు చేటని అన్నారు.రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రత్యర్థులని బిజెపి ప్రభుత్వం వేధిసస్తుందన్నారు.కేంద్రంలో బీజేపీ వచ్చాక ఇలాంటి దుర్మార్గాలు పేట్రేగి పోతున్నాయని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విచారణ పేరుతో కవితను వేధిస్తున్నారని ఆరోపించారు.ఈ. డి అధికారులు మహిళల విచారణ చేసే క్రమం లో నిబంధనలు పాటించడంలేదన్నారు.కవిత ఎక్కడికి పారిపోవడం లేదని విచారణకు సహకరిస్తా అని చెప్పినా కూడా రాత్రి సమయం వరకు విచారించడం వేధించడమే అని ఆయన ధ్వజమెత్తారు. మహిళల హక్కులను గౌరవించాల్సింది పోయి చట్టంలో ఉన్న లోసుగులను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడుతున్న బీజేపీ దుర్మార్గాలను ప్రజల్లో ఎండగట్టి బీజేపీ నుండి దేశాన్ని రక్షిస్తామని స్పష్టం చేశారు.బీజేపీ పార్టీ నాయకుల కను సన్నల్లో ఈడీ పనిచేస్తుందని విమర్శించారు. ప్రజా కోర్టులోనే బీజేపీ బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్


దేశంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న వరంగల్‌లో జనచైతన్య యాత్ర ప్రారంభమై 28 వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు, మేధావులు యాత్రలో భాగస్వాములు కావాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ మోడీ, అమిత్ షా నేతృత్వంలో దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు, లక్షల కోట్లకు కట్టబెడుతూ నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజలను చైతన్యం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా వ్యవహరించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకన్నగౌడ్, లూర్దు మారయ్య, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య మర్రి బక్కయ్య, సుధీర్, నాగయ్య, చిన్నబోయిన నాగమణి, పుట్ట సత్తయ్య, మల్లయ్య, పన్నాల శశికళ పాల్గొన్నారు.

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అధ్వర్యంలో రైస్ మిల్ అసోసియేషన్ యాజమాన్యం మిర్యాలగూడ పట్టణ సేఫ్టీ, సెక్యూరిటీలో బాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు 5 లక్షల రూపాయలు చెక్కును విరాళంగా ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. నల్లగొండ జిల్లా నేర రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని, ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల పాత్ర కీలకం కానుంది కాబట్టి ప్రతి ఒక్క గ్రామంలో, పట్టణంలో, రహదారి కూడలిలో, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లాను ప్రజా రక్షణ, ప్రజా సేయస్సు కోసం పారిశ్రామిక వేత్తలు, ప్రజా ప్రతినిదులు, వ్యాపార సముదాయాలు సంఘాల వారు, అనేక మంది వ్యాపార వేత్తలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,వన్ టౌన్ సిఐ రాఘవేందర్,రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్,సభ్యులు కుషలయ్య,రమేష్,లింగయ్య, బాబీ మరియు శ్రీనివాసులు పాల్గొన్నారు.



రంగా నగేష్‌కు నివాళులు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన రంగా కోటిలింగం కుమారుడు నగేష్ గుండెపోటుతో గురువారం మరణించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన మృతదేహాని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, గుండబోయిన సైదులు, దాసరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట కాటం వెంకటేశం, బట్టు ఐలేష్, నరా మోహన్‌రెడ్డి, కొల్లోజు శ్రీనివాసులు, ఎద్దులపూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులతో అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిదిలోని జయరాం తండాలో జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు సాగర్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందంతో బుధవారం రాత్రి 10 గంటల వరుకు గ్రామస్తులకు నేరాల నియంత్రణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని చదవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, షీ టీమ్, 100 డయల్ పై అవగాహన ఉండాలని చెప్పారు. నేరనియంత్రణ చర్యలు, మహిళా చట్టాలపై, ట్రాఫిక్ తదితర సమస్యలపై అవగాహన కల్పించారు. కళా బృందం సభ్యులు పాటల రూపంలో, నాటకం రూపంలో గ్రామస్తులకు కళ్లకు కట్టినట్లు చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ దీపాచీనా నాయక్, ఎంపీటీసీ శ్రీరాములు, ఉపసర్పంచ్ హంస్లీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగట్టాలి

- జనచైతన్య యాత్రల పోస్టర్ ఆవిష్కరణ
- జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న జనచైతన్య యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్‌చేస్తూ మూడు బృందాలు "జనచైతన్య యాత్ర" పేరుతో బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్, చిట్యాల కేంద్రాలలో సభలు జరుపుతున్నాం. బీజేపీ 8 ఏండ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. బీజేపీ, దానివెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మత చిచ్చు, ఈ దేశాన్ని మధ్యయుగాల నాటి పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసే దాని ప్రయత్నాలను ప్రజల ముందుంచుతామన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా నల్లగొండ జిల్లాలో ప్రత్యేకించి ఈ యాత్రను పెద్దఎత్తున జరపాలని నిర్ణయించామని, ఇప్పటికే పార్టీ, ప్రజా సంఘాలతో సమావేశం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ యాత్రలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మునుగోడు : మతోన్మాద బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. గురువారం మండలంలో గ్రామ గ్రామాన జన చైతన్య యాత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్,



మునుగోడు

సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, గోస్కొండ నరసింహ, కొమ్ము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలనకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రలకు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు, మేధావులు సహకరించి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) త్రిపురారం, నిడమనూరు మండల కమిటీల సమావేశం త్రిపురారంలోని అనుముల నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, త్రిపురారం, నిడువనూరు మండల కార్యదర్శులు



త్రిపురారం

దైద శ్రీను, కందుకూరి కోటేష్, మండల కమిటీ సభ్యులు కొప్పువెంకన్న, నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్, వల్లపు వెంకన్న, కోదండ చరన్‌రాజ్, దైద జానకమ్మ, మల్లికటి చంద్రశేఖర్, నర్సారెడ్డి, పీ.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : ఈ నెల 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కొటేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్స్‌ను



నిడమనూరు

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్, మలికంటి చంద్రశేఖర్, కోదండ చరణ్, రాజు, పాలోజు సుదర్శన్, ముత్యాల కేశవులు, మెరుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల వేలం ప్రారంభం

- నేడు, రేపు కొనసాగనున్న ప్రక్రియ
- తొలిరోజు 23 ప్లాట్లు, మూడు పాక్షిక గృహాల విక్రయం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహాల నాల్గవ విడత భౌతిక వేలం ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. వేలంలో ఔత్సాహికులు, ఉద్యోగుల నుండి మంచి స్పందన కనిపిస్తోంది. నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎదురుగా వున్న శ్రీవల్లి టౌన్‌షిప్‌లో ప్రభుత్వపరంగా విద్యుత్ సౌకర్యం, రహదారులు, డ్రయినేజీ మౌలిక వసతుల పనులు కల్పించనున్నారు. ఇప్పటికే పనులు శర వేగంగా కొన సాగుతున్నాయి. శ్రీ వల్లి టౌన్ షిప్‌లో ఓపెన్ ప్లాట్‌లు ,పాక్షిక నిర్మాణ గృహాలకు మూడు విడతలుగా భౌతిక వేలం నిర్వహించిన విషయం తెలిసిందే. మూడు విడతల నిర్వహించిన వేలంలో ఔత్సాహిక వేలం దారులు, ఉద్యోగుల నుండి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం నాల్గవ విడత లో మరో 133 ఓపెన్ ప్లాట్‌లు, 253 పాక్షిక నిర్మాణ గృహాల విక్రయాలకు వేలం నిర్వహిస్తున్నారు. నేడు, రేపు కూడా భౌతిక వేలం ప్రక్రియ కొనసాగనుంది. ఇందులో భాగంగా తొలి రోజైన గురువారం షెడ్యూల్‌ను అనుసరిస్తూ ఉదయం, మధ్యాహ్నం వేళలో వేలం జరిగింది. ఈ భౌతిక వేలంలో తొలి రోజు 23 ఓపెన్ ప్లాట్ లు, మూడు పాక్షిక గృహాలను బిల్డర్ లు, ఉద్యోగులు వేలంలో కొనుగోలు చేశారు. ఉదయాదిత్య భవన్ ఆవరణలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, బిడ్డర్ల నుండి ఈ.ఎం.డీ ధరావత్తు పది వేల రూపాయల డీడీని స్వీకరిస్తూ, టోకెన్లు, దరఖాస్తు ఫారాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. వేలంలో పాల్గొనే బిల్డర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్, బ్యాంకు డీడీలు తీసేందుకు వీలుగా ప్రత్యేక కౌంటర్‌ను సైతం అందుబాటులో ఉంచారు. కాగా, శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్న బహిరంగ వేలం ప్రక్రియకు సకాలంలో బిడ్డర్లు పాల్గొనాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అరుదైన అవకాశం సద్వినియోగం చేసుకొని ఓపెన్ ప్లాట్ లు, గృహాలు వేలంలో స్వంతం చేసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు. ఇదివరకు 7,000 రూపాయలు ఉన్న చదరపు గజం ప్రారంభ ధరను రూ. 6,000 లకు ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. భవిష్యత్ పెట్టుబడులకు, నివాసంకు శ్రీవల్లి టౌన్షిప్ ప్లాట్లు, గృహాలు ఎంతో అనుకూలమైనవని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేలంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, గృహ నిర్మాణ పీడీ.రాజ్‌కుమార్, సీపీఓ బాల శౌరి తదితరులు పాల్గొన్నారు.

దారి దోపిడీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- అదుపులో ఏడుగురు నిందితులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కే.అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ

దారి దోపిడికి పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని ఏడుగురు నిందితులను అరెస్టు చేసి వీరి వద్ద నుండి ఒక కార్, 39 సెల్ ఫోన్లు, కత్తి, ఐరన్‌రాడ్ స్వాదినం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈనెల 8న సాయంత్రం సూర్యాపేటకు చెందిన అమరాగాని శ్రీనివాస్ డీసీఎం డ్రైవరు నల్లగొండ మండలంలోని దండెంపల్లి గోషాల వద్ద డీసీఎం ఆపి పడుకొని నిద్రిస్తున్న సమయంలో ఒక కార్‌లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి రాడ్‌తో కొట్టి గాయపర్చి ఒక సెల్ ఫోన్, రూ.1,500 గుంజుకొని పారిపోయారు. దీంతో బాధితుడు శ్రీనివాస్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని గురువారం ఉదయం 6 గంటల సమయంలో పానగల్లు బై పాస్ వద్ద టూ టౌన్ ఎస్ఐ, సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో టీఎస్11ఈయూ7021 గల కార్ అనుమానస్పదంగా తిరుగుతూ పోలీసుని చూసి మిర్యాలగూడ వైపుకు పారిపోతుండగా వెంబడించి పట్టుకొని కార్‌ని చెక్ చేయగా అందులో ఉన్న రాడ్, కత్తి, 39 సెల్ ఫోన్లు స్వాదినం చేసుకొని విచారణ చేపట్టారని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఉబది అరవింద్, యాచారం మండలానికి చెందిన కడమంచి గణేశ్, మాల్ చెందిన కరమంచి శ్రీహరి, యాచారం మండలం గౌరేలికి చెందిన విగ్నెష్, ఏ.విక్కీ, నిడుమనుర్ మండలానికి చెందిన ఆలేటి వెంకటయ్య ఇద్దరు మైనర్లుగా గుర్తించారు. వీరు గతంలో చాల ప్రాంతాల్లో దారి దోపిడిలకు పాల్పడట్టు విచారణలో తెలిందని పేర్కొన్నారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనపర్చి తక్కువ సమయంలో కేసును ఛేదించిన నల్లగొండ డీఎస్పీ నరసింహరెడ్డి, టూ టౌన్ సీఐ డీ.చంద్ర శేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ సీ.శ్రీను, ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, కే.భాస్కర్‌రెడ్డి, కానిస్టేబుల్‌లు శంకర్, బాలకోటి, గాంధీ, వెంకన్నలను ఎస్పీ అభినదించారు.

టీఎస్పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించాలి

- లీకేజీకి కారణమైన వారిని శిక్షించాలి
- చైర్మెన్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నల్లండ

రాష్ట్రంలో నిరుద్యోగ యువకులతో చలగాటమాడుతున్న టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, లీకేజ్ కి బాధ్యులైన వారందరినీ ఉద్యోగాలనుంచి తొలగించాలని, టీఎస్పీఎస్ చైర్మెన్‌ని తొలగించి కఠిన శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యూత్ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం వద్ద జనార్ధనరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున, సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లిదండ్రులు ఎంతో శ్రమకూర్చి తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పల్లెలు విడిచి పట్నాలకు పంపి చదివించి మెరిట్‌గా తయారు చేశారని కానీ ఇంటి దొంగల పని వలన చదువురాని దొంగలకు మెరిట్ రావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు సమస్త ప్రజల అనుమానాలకు తావు లేకుండా సీబీఐ చేత విచారణ జరిపించాలని, టీఎస్పీఎస్సీ ద్వారా జరిగిన ఎనిమిది పరీక్షలలో కూడా లోపాలు ఏమైనా జరిగినేమో సవివరంగా విచారించాలని, వారింటికి బాధ్యులైన వారిపైన కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి వెంటనే చైర్మెన్‌ను తొలగించి ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ బోయిన సైదులు, మేడ కిరణ్, సతీష్, రాజు, మంజుల, స్వప్న, నరేష్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-వేములపల్లి

ఈనెల 20న మిర్యాలగూడలోజరిగే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను మిర్యాలగూడలోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, చల్లబట్ల ప్రణీత్‌రెడ్డి, పుట్టల సైదులు, సీఐటీయూ మండల కార్యదర్శి కోడిరెక్క వెంకన్న, మక్తాల లింగాస్వామి, ఇద్రపెల్లీ మారయ్యా, తక్కెళ్లపేల్లి యేసు, మెరుగు యపెతు, అనిరెడ్డీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయి విచారణ వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంట వివరాల కోసం అధికారులు క్షేత్రస్థాయి విచారణ వెంటనే చేపట్టాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు మండలాలలో గురువారం వడగండ్ల వాన కురిసి పంట నష్టం జరిగిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట నష్ట వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

గ్రామ రైతులు ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోయగూడెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు గర్భాకోశ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి గ్రామ రైతులకు పశువైద్య మందులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీని పశు వైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నెమలి సునీత కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బీవీ.రమణ రాజు, మాజీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, గ్రామ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కున్‌రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యంరెడ్డి, గ్రామ గొర్ల కాపర సంఘం అధ్యక్షుడు మేండే సైదులుయాదవ్, జిల్లా పశు వైద్య అధికారీ(ఈఓ)(డీఎల్ డీఏ) డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ కేశవ్ అజ్మీరా, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-నల్లగొండ

విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. టూ టౌన్ పట్టణ కేంద్రంలో 13 కేంద్రాలలో బందోబస్తు ఏర్పాట్లు చేసి నీలగిరి, ప్రగతి, ఆల్ఫా, మైనారిటీ కాలేజ్‌లను సందర్శించి ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా కాలేజ్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట టూ టౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సైలు రాజశేఖర్, సంపత్, సిబ్బంది ఉన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్రంలో మెజారిటీ పార్లమెంటు సభ్యులు ఉన్న బీజేపీ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయకపోవడం వెనక మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తుందని అర్థమవుతుందని, మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. గురువారం నల్లగొండలోని అంబేద్కర్ భవనంలో భూతం అరుణ అధ్యక్షతన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలపై వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. ఇటీవల పరువు హత్యలు, దేశ పరువు, తీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దాడుల వెనక పరిశీలిస్తే అసలీలత సినిమాలు, మద్యం, గంజాయి మత్తు పదార్థాల వలన ఈ దాష్టకాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. నేడు మత ఉన్మాదులు ఫాసిస్టు వాదులు మహిళలు బాల్యంలో తల్లిదండ్రులపైన యవ్వనంలో భర్తలపైన వృద్ధాప్యంలో పిల్లలపైనా ఆధారపడాలని జోస్యం చెబుతూ వంటింటికే పరిమితం చేయాలని మనస్మృతి ఆధారంగా రాజ్యాన్ని పరిపాలించాలని చూస్తున్నారని తెలిపారు. మనిషిని మనిషిగా చూడలేని ఈ పాలన మనకు అవసరము లేదని చెప్పారు. మహిళలు చైతన్యవంతమై ఉద్యమాల బాటలో నడుస్తూ పోరాడాలని కోరారు. నేటి యువత భవిష్యత్తు అంధకారం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మహిళల సమస్యలపై మండలాల వారిగా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిట్టా సరోజ, నల్లగొండ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మేకల వరుణ, విజ్ఞాన స్కూల్ ప్రిన్సిపాల్ సంహితరాణి, ఎండీ. సుల్తానా, బొల్లోజు భారతమ్మ, గోలి వెంకటమ్మ, బొల్లెపల్లి మంజుల, చినపాక మంజుల కృష్ణవేణి, తంతెనపల్లి సైదమ్మ, సరస్వతి, నలుపరాజు ఉమా, బండారు సాలమ్మ , అనిత, దేవకమ్మ, సుమిత్ర, రమాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఏడవ రోజు కొనసాగిన నాటిక పోటీలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలలో భాగంగా గురువారం 7వ రోజుకు చేరింది. ప్రఖ్యాత అంతర్జాతీయ నటులు చైర్మెన్ జీజీకే ఫౌండేషన్ హైదరాబాద్ గుమ్మడి గోపాలకృష్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, ఉపాధ్యక్షులు, సాంస్కృతిక కళా కేంద్రం వీరసూరి జానకిరామ శర్మ, సద్గురు త్యాగరాజ నాట్య కళాపరిషత్ అధ్యక్షులు పుల్లాభట్ల కృష్ణమూర్తి శర్మ, గ్రేడ్-1 తెలుగు పండితులు వారణాసి ఆంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేశారు. మురళీకృష్ణ సాంస్కృతిక కళా సంఘం హైదరాబాద్ వారిచే లి"వసంతరాజీయం"లి పద్య నాటకం, సిరిమువ్వ కల్చరల్ హైదరాబాదు వారిచే లి"థింక్"లి సాంఘిక నాటిక ప్రదర్శించారు ఈ నాటికలు ప్రేక్షకులకు అలరించాయి అనంతరం కళాకారులు మాట్లాడుతూ శాసనసభ్యులు నలమోతు భాస్కరరావు ఉదయం అల్పాహారం...మధ్యాహ్నం భోజనం...రాత్రి భోజనం వసతి కల్పించారు. ఈ భోజనం వసతికి కళాకారులు విందు భోజనం వలే ఉన్నట్లు కొనియాడారు. అందుకు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం కమిటీ సభ్యులు శాసనసభ్యులు భాస్కర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే క్రిమినల్ చర్యలు

- సివిల్ సప్లై డీటీ రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని విద్యానగర్ (హౌసింగ్ బోర్డు) షాప్ నెంబర్ 2382001 ను ఆకస్మికంగా తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించారు. 37క్వింటాళ్ల 55 కిలోల బియ్యం తక్కువగా ఉండడంతో షాపు నిర్వాహకుడు ఇన్‌చార్జి డీలర్ షాప్ నెం 2382001 దీరవత్ అశోక్ (2382032) పై 6ఏ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. షాపులో ఉన్న నిల్వలను పక్కనే ఉన్న మరో షాపు నెంబర్ 2382043 డీలర్ అయిన ఎస్‌కే. అహ్మద్‌కు అప్పగించినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన, అక్రమంగా తరలించిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాలను ప్రతిరోజు తనిఖీలు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం సక్రమంగా కార్డుదారులకు అందించాలని సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ ఉన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో గురువారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని నార్కట్‌పల్లి కామినేని దంతవైద్యశాల వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో భాగంగా దంతాల ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన పెంపొందించారు. ఈ శిబిరంలో రెండు వందల మందికి పైగా ఉచిత దంత వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సౌమ్య - రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ ఉచిత దంతవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ ప్రజలు, కామినేని దంతవైద్యశాల ప్రిన్సిపాల్ తపస్ కుమార్, బంధ్యోపాధ్యాయ, ఏట. గోపాల్ రెడ్డి, బీరాజబాబు, రాధిక మిత్ర, పీఆర్ఓ గణేష్, నర్సింగ్‌రావ్, చంద్రశేఖర్, వైద్య బృందం పాల్గొన్నారు.




సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో వేములపల్లి, మాడుగులపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకొచ్చారని, వాటిని నిజమైన అర్హులకు అందేలా కార్యకర్తల కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేసి పార్టీ బలోపేతంకు పాటుపడాలని కోరారు. గ్రామాల్లో ప్రతిపక్షాలు చేసే అసత్యపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఆయా మండలాల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఇరుగు వెంకటయ్య, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, కట్ట మల్లేష్‌గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, రాజగోపాలరావు, మిర్యాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని ఎల్బి నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓగా మాన్యశ్రీ, ఎంఈఓగా గ్రీష్మ, ప్రధానోపాధ్యాయులుగా వినయ్ విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ టి ఉమా, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కృష్ణయ్య, ఉపాధ్యాయురాలు శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే అవసరం

- ఎంపీటీసీ చెరుకు సృజన

నవతెలంగాణ -తుంగతుర్తి

ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరికీ కరాటే ఎంతో అవసరమని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. గురువారం జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన మేరీ మదర్ పాఠశాల విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. గ్రామీణ స్థాయి విద్యార్థులను జాతీయస్థాయిలో నిలిపిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు బొంకూరి మధు, మద్దెల మహేష్, సాయికిరణ్, సాయిరాం, సాయికుమార్, సురేష్, నాగరాజు, కొండ మధు, శివ, సతీష్, తడకమల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మునగాల

ఈనెల 17 నుంచి 29 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొ రేట్ విధానాలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సాగే యాత్రలను విజయ వంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం మతవిద్వేశాలను రెచ్చ గొడుతుందని విమర్శించారు. తెలంగాణాలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తుందని తెలిపారు. కార్పొరేట్



శక్తులకు లక్షల కోట్లు రూపాయలు కట్ట పెడుతూ ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ సాగుతున్న ఈ జనచైతన్య యాత్ర ఈనెల 25న సూర్యాపేట జిల్లాలోని కోదాడకు వస్తుందని చెప్పారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం మండవ వెంకటాద్రి, వెంకన్న, నాగయ్య, గోపయ్య ఉపేందర్, పాల్గొన్నారు.

మఠంపల్లి : మఠంపల్లి మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టుతున్న జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ యాత్ర నేటినుంచి ఈనెల 29 వరుకు జరుగుతుందని నాయకులు తెలిపారు. పోస్టర్లను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా, పొడిచెట్టి రాము, ప్రభు దాసు, సైదమ్మ, నాగమణి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : ఈనెల 17 నుంచి 29 తేదీ వరకు నిర్ణయించే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగర పాండు కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో నిరహించిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,



మండల కార్యదర్శి షేక్ యాకూబ్, దోసపాటి భిక్షం, యానాల సోమయ్య, అంబటి భిక్షం, నందిపాటి మట్టయ్య, వెంకటప్పయ్య, బొల్లెపల్లి శీను, నందిపాటి నాగయ్య, వెంకన్న, సైదిరెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని భక్తాలపురం, దూపహడ్, చీదేళ్ల, ధర్మపురం గ్రామాలలో ఈ నెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్ర పోస్టర్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు నెమ్మాది అడిమయ్య, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, శాఖ కార్యదర్శి పీరయ్య, ఉపసర్పంచ్ సుజాతసైదులు, సుమీల, ఉదయశ్రీ, పద్మ, మురళి, ఉదయ్, ముత్తయ్య, బాబు, వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరుగు జన చైతన్య యాత్ర జయప్రదం చేయాలని ఆ పార్టీ నేరేడుచర్ల టౌన్ కార్యదర్శి కొదవగల నగేష్ కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం ఆరిపండి భవన్లో జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు కుంకు తిరుపతయ్య, అనేగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, శ్రీను, ఎస్.కె ఆఫీస్ గుర్రం ఏసు కోదాటి సైదులు, కొండ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 17 నుంచి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాస్ సాయికుమార్ పిలుపునిచ్చారు.



గురువారం స్థానిక ఏడవ వార్డులో బస్సు యాత్ర పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్య యాత్రలు కొనసాగుతాయని తెలిపారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం చేసిన పోరాటం స్ఫూర్తి గా కార్మికులు ,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచూరి జానకి రాములు, మామిడి సుందరయ్య ,రాచూరి లక్ష్మి నల్ల మేకల రాజమ్మ, శేఖర్, మామిడి రేణుక, సైదులు, మంగయ్య ,నాగరాజు, నరసమ్మ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకే సంఘంగా ఏర్పడిన 13 భవన నిర్మాణ కార్మిక సంఘాలు

- త్వరలో కార్మిక భవనం కోసం శంకుస్థాపన
- 15 వేల మంది కార్మికుల తో బహిరంగ సభ
- మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



భవన నిర్మాణ కార్మికులందరూ ఏకమై ఒకే సంఘంగా ఏర్పడటం శుభపరిణామమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు మంత్రి కి కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. క్రమశిక్షణతో ఉండి భవన యజమానుల మనసును చూరగొనాలని పేర్కొన్నారు. కార్మికుల అంతా లేబర్ ఇన్సూరెన్స్ ను కలిగి ఉండాలని సూచించారు. ఇన్సూరెన్స్ పాలసీ కి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. బానుపురి భవన కార్మిక సంఘం గా ఏర్పడిన శుభ సందర్భంగా ఉగాది కానుకగా కార్మిక భవన నిర్మాణానికి శంకస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుర్ర నర్సయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బిమ్మగాని వెంకన్న గౌడ్ తో పాటు, పెయింటర్స్ సంఘం అధ్యక్షుడు పేరాల వెంకన్న, ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకన్న, ఇరుగు సంజీవ, ప్లంబర్ సంఘం అధ్యక్షుడు చినగాని గోవర్ధన్, మార్బుల్ అండ్ గ్రానైట్ అధ్యక్షుడు దుబ్బ ప్రేమ్, టైల్స్ సంఘం అధ్యక్షుడు బొట్టు శ్రీను, మట్టి పని వారి సంఘం అధ్యక్షుడు కొంచెం వెంకటేష్, రాడ్ బైండింగ్ సంఘం అధ్యక్షుడు దాసరి నగేష్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు నిమ్మల వెంకన్న రఫీ, పిఓపి యూనియన్ అధ్యక్షులు బొల్లి కొండ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలకపాత్ర

నవతెలంగాణ-చిలుకూరు

దేశ రాజకీయాలలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లా మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బేతవోలు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే గులాబి పార్టీ లక్ష్యం అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడేది గులాబీ పార్టీ మాత్రమే అని తెలిపారు. పార్టీ కన్నతల్లి లాంటిదని కీలక పాత్ర పోషించిన కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొండా సైదయ్య, ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాసరెడ్డి, రైతు సమన్వయ



సమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్, మాజీ ఎంపీపీ బజ్జూర్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బట్టు శివాజీ, సొసైటీ చైర్మెన్లు జనార్దన్, సైదులు, వైస్ చైర్మెన్ అక్కినపల్లి జానకి, రామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శీను, కస్తూరి నర్సయ్య, కడియాల వెంకటేశ్వర్లు, సర్పంచులు శంకర్, నందలాల్ తదితరులు పాల్గొన్నారు.

మక్త కొత్తగూడెంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలను తగలబెట్టిన గ్రామస్తులు

- కమ్యూనిటీ హాల్ మంజూరైంది శంకుస్థాపనకు మంత్రి వస్తున్నారని చెప్పిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు
- మంత్రి గ్రామానికి వచ్చి కాలనీకి రాలేదని నిరసన

నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్



మండల పరిధిలోని మక్త కొత్తగూడెం గ్రామంలోని వడ్డెర కాలనీలో కమ్యూనిటీ హాల్ కోసం గురువారం మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తారని ఆశ పెట్టుకున్న కాలనీ వాసులకు మంత్రి గ్రామం లోకి వచ్చి కాలనీకి రాక పోవడంతో వడ్డెర కాలనీ వాసులు నిరాశకు లోనయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వడ్డెర కాలనీకి కమ్యూనిటీ హాల్ మంజూరు అయిందని నేడు మంత్రి జగదీశ్వర్ రెడ్డి కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు కాలనీకి వస్తున్నారని చెప్పడం తో వేల రూపాయలు ఖర్చు చేసి టెంట్, ఫ్లెక్సీ లు, పూల దండలు, మైకులు ఏర్పాటు చేసుకున్నారు. స్థలాన్ని శుభ్రం చేసిపెట్టారు. మంత్రి రాక కోసం ఎదురు చూసిన వారికి గ్రామం లో గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. మంత్రి తమ కాలనీ కి రాక పోవడం తో నిరాశ తో నిరసన కు లోనయ్యారు. కమ్యూనిటీ హాల్ మంజూరు అయిందని చెప్పిన బీ ఆర్ ఎస్ ప్రజాప్రతినిధుల మాటలు భూటకమని గ్రహించిన వడ్డెర కాలనీ వాసులు ఆగ్రహం తో తాము అభిమానం తో పెట్టిన ఫ్లెక్సీ లను తగుల బెట్టారు. కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కాంగ్రెస్ హయాంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కేటాయించారని ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తారని ఏళ్ల తరబడి చూస్తే తమ సమస్య పట్టించు కోవడంలేదని మండిపడ్డారు. శంకుస్థాపనకు కట్టిన బీఆర్ఎస్ ఫ్లెక్సీలను, మంత్రి జగదీష్ రెడ్డి ఫొటోలను, జెండాలను కాలనీవాసులే తగలబెట్టారు. బీఆర్ఎస్ నాయకులు ఎవరు తమ కాలనీకి రావద్దని హెచ్చరించారు.

ఏషియాలోనే ప్రతిష్టాత్మకంగా పేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం

- 141 మున్సిపాలిటీలలో ఈ మార్కెట్ రోల్ మోడల్ గా నిలుస్తుంది
- తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ శ్రీధర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఏషియాలో ప్రతిష్టాత్మకంగా సూర్యాపేట పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందని మరో నెలలో పనులన్నీ పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధం చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖా చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జమ్మిగడ్డలోని ఎస్‌టీపీ ప్లాంట్ ను, చివరి దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. జమ్మిగడ్డలో ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం పూర్తి అయిందని అండర్ గ్రౌండ్ వద్ద పైప్ లైన్ వద్ద కనెక్షన్ ఇవ్వాల్సి ఉందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఏషియాలో ప్రతిష్టాత్మకంగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో 165 కమర్షియల్ షాపులతో పాటు వివిధ వ్యాపారులకు అనుగుణంగా ఫ్లాట్ ఫార్మ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా కూరగాయలు, పండ్లు, పూలు, మటన్ అన్ని ఒకే చోట దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు అనుబంధంగా వెజ్, నాన్ వెజ్, ఫ్లవర్ మార్కెట్లతో పాటు క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 141 మున్సిపాలిటీలలో ఏర్పాటు చేస్తున్న మార్కెట్లలో ఇది రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. మరో నెల రోజుల్లో పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి రామానుజుల రెడ్డి, కోదాడ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, టీయుఎఫ్ఐ డీసీఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ పీహెచ్ సత్యనారాయణ, ఈఈ జి కే డి ప్రసాద్, డీఈ సత్య రావు, రమాదేవి, ఓ.స్వాతి ,ఏఈలు సుమంత్, వరుణ్ , నరేందర్ ,ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ కాంట్రాక్టర్ కట్టా .వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమ గీతం పడాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ- చివ్వెంల

కేసీఆర్ పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని 28 వ రోజు హాత్ సే హాత్ జోడో మహా పాదయాత్ర గుంపుల గ్రామం నుండి తిరుమలగిరి గ్రామానికి చేరుకుంది . ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్రను చేపట్టానని అన్నారు. 9 ఏండ్లుగా నియోజకవర్గానికి మంత్రి జగదీష్ రెడ్డి ఏం చేసిండో చెప్పాలని, అభివృద్ధి పేరుతో వేలకోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న మంత్రి జగదీష్ రెడ్డి కి, చోటా మోటా బీఆర్ ఎస్ నాయకులకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గోదాల రంగారెడ్డి, షఫి, నామ ప్రవీణ్, వేణు, స్వామి నాయుడు, ఫరూక్, గోపాల్ రెడ్డి, మండల నాయకులు నర్సి రెడ్డి, కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ జిల్లా సాధన కోసం సకల జనులు ఉద్యమించాలి

నవతెలంగాణ- నేరేడుచర్ల

మిర్యాలగూడ జిల్లా సాధన కోసం మిర్యాలగూడ నియోజకవర్గం, నాగార్జునసాగర్ నియోజకవర్గం, హుజూర్ నగర్ నియోజకవర్గంలోని సకలజనులు ఉద్యమాల బాటపడితేనే జిల్లా సాధన సాకారమవుతుందని నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి మండలాలఅఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నేరేడుచర్లలో జరిగిన అఖిల పక్ష సమావేశానికి హాజరైన పలువురు మాట్లాడుతూ వాణిజ్యపరంగా వ్యవసాయపరంగా రాజకీయపరంగా ఎంతో ముందంజలో ఉన్న మిర్యాలగూడను జిల్లా గా ఏర్పాటు చేయాలని, సాగర్ నుండి పులిచింతల వరకు మూడు నియోజకవర్గాల పరిధిలో కృష్ణ పరివాహక ప్రాంతం ఉన్నదని కింద కృష్ణా నది పైన సాగర్ ఎడమ కాలువ మధ్య ఈ మూడు నియోజకవర్గాలు దేశానికి అన్నం పెట్టే ధాన్యం పండించేది ఎక్కువగా ఈ ప్రాంత వాసులేనని తెలిపారు. ఈ మూడు నియోజకవర్గాలు కలిపితే సుమారు తొమ్మిది లక్షల జనాభా ఉన్నదని, 18 కి పైగా మండలాలు ఉన్నాయని, ముఖ్యంగా నేరేడుచర్లప్రాంతానికి జిల్లా కేంద్రం తలాపునే ఉంటుందని, మిర్యాలగూడ జిల్లా గా కావాల్సిన హంగులు అన్నీ ఉన్నాయని, రైలు సౌకర్యంతో పాటు, అన్ని రకాల ప్రయాణ వసతులుఉన్నాయని, ప్రజల మనోభావాలను గుర్తించి గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి మిర్యాలగూడ జిల్లా ప్రకటించాలని కోరారు. అఖిలపక్ష సమావేశానికి మిర్యాలగూడ జిల్లా సాధన సమితి సభ్యులు జ్వాలా వెంకటేశ్వర్లు, చేగొండి మురళి, కొణతం సత్యనారాయణ రెడ్డి, ధూళిపాళ ధనుంజయ నాయుడు,పాల్వాయి రమేష్, కొదమగుండ్ల నగేష్, బాలా వెంకటేశ్వర్లు బచ్చలికూరి ప్రకాష్ రాపోలు నవీన్,సరికొండ నాగేశ్వరరావు, పొనుగోటి జంగారావు, రావుల సత్యం, కే అనంత ప్రకాష్, జనిగల శ్రీనివాస్, అబ్రహం, యల్ల బోయిన సింహాద్రి, నర్సింగు అంజయ్య త్రిపుర సుధాకర్ రెడ్డి, అనంత ప్రకాష్ మచ్చ సోమయ్య, నీలా రామ్మూర్తి, బాదే నరసయ్య ముళ్ళ జానయ్య, కర్రీ సతీష్ రెడ్డి, ఇంజమూరి వెంకటయ్య పత్తిపాటి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నిరసనల్లో నిరుద్యోగులు పాల్గొనాలి

- బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే నిరసనల్లో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూప్ 1 పరీక్ష రద్దు కోసం ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ చేపట్టే దీక్షకు నిరుద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఉన్నత విద్యలు పూర్తి చేసి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్‌లలో ఏండ్ల తరబడి శిక్షణ పొందుతున్న నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడితే బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ ఏఈ పోస్టుల పరీక్షా పేపర్ లీకేజీలో ప్రభుత్వ హస్తం ఉందన్నారు. పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి భీమయ్యగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్, ఉపాధ్యక్షులు చింతల రమేష్, మహిళా కన్వీనర్ అంతోటి జ్యోతి, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

50 వసంతాల వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలోని యూపీఎస్ స్కూల్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకలలో ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులతో కలిసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించి చిన్నారులతో కలిసి నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు ఎంపీపీ చింతా ని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్, సర్పంచ్ అంబేద్కర్,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అరుణతార అరబండి పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-పాలకీడు



పాలకీడు మండల కేంద్రంలో నిస్వార్థపరుడు, ప్రజా సేవకుడు,నిరాడంబరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే ఆ రిబండి లక్ష్మీనారాయణ రాజకీయ ప్రయాణం, ఉద్యమ ప్రస్థానం గురించి తెలియజేయడానికి గురువారం అరుణతార అరబండి పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ అమరజీవి లక్ష్మీనారాయణ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజలతో మమేకం కావడం, క్రమశిక్షణ కలిగి ఉండటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఆయన నిరాడంబరంగా జీవిస్తూ నల్లగొండ జిల్లాలో, మిర్యాలగూడ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) విస్తరణ కోసం విశేష కృషి చేశాడని తెలిపారు. తన ఉపాధ్యాయ వృత్తిని,ఉద్యోగాన్ని వదులుకొని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా చేత పట్టి, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఆయన హయాంలోనే మిర్యాలగూడలో కేఎన్ఎమ్ డిగ్రీ కాలేజీ, నేరేడుచర్ల జూనియర్ కళాశాల, తీసుకువచ్చారని ఆయన జీవితం ఆయన నిరాడంబరత నిస్వార్థం నేటి తరానికి స్ఫూర్తి కావాలని, ఆయన రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్, సుంకరి క్రాంతి కుమార్, సీపీఐ(ఎం) మండల నాయకులు గుర్రం ధన మూర్తి, బానోతు రాజు, దిద్దకుంట్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి టీడీపీ

నవతెలంగాణ- నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని 7 , 8 వార్డుల్లో ఇంటింటికీ టీడీపీకార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు పొనుగోటి. జంగారావు అధ్యక్షత వహించగా నల్గొండ పార్లమెంటు అధ్యక్షులు నెల్లూరి దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వల్ల కేవలం పార్టీ కార్యకర్తలకు వచ్చే ప్రమాదబీమానే గాక సామాన్య ప్రజలకు అనారోగ్య పరిస్థితిలో వివిధ హాస్పిటల్ యందు చికిత్సలకు అయ్యే ఖర్చులలో రాయితీ పొందవచ్చునన్నారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర నాయకులు పాల్వాయి రమేష్ , నేరేడుచర్ల మండల పార్టీ కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య పచ్చిపాల వెంకన్న యాదవ్ , యడవల్లి వెంకట రెడ్డి , ఏనుగంటి పుల్లయ్య చౌదరి , చింతల నర్సింహరావు , 7 , 8 వ వార్డు నాయకులు సామ సైదులు , చందమళ్ళ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలందరి ఆరోగ్య భద్రత కోసమే ఆయుష్మాన్ భారత్

నవతెలంగాణ-తుంగతుర్తి

దేశ ప్రజలందరి ఆరోగ్య భద్రత కోసమే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని బీజేపీజిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. గురువారం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశానుసారం మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ పథకంలో ప్రజలందరూ చేరే విధంగా అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, బీజేవైఎం నాయకులు నారాయణదాసు నాగరాజు, బొంకూరి మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ -తుంగతుర్తి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శమని ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 19న రాయినిగూడెంలో నిర్వహించే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, కమ్యూనిస్టు ముద్దుబిడ్డ, మల్లు స్వరాజ్యం తెలంగాణ సాయుధ పోరాటంలో 13 సంవత్సరాల వయసులోనే తుపాకీ పట్టి తన అన్నగారైన భీమ్ రెడ్డి నరసింహారెడ్డితో ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిందని అన్నారు. స్వరాజ్యం స్ఫూర్తితో నేటి యువత ముఖ్యంగా మహిళలు ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొని దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు విష్ణుమూర్తి, దేవరాజ్, ఓరుగంటి అంతయ్య, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



తూముల బ్రదర్స్‌కు మాతృ వియోగం

- సంతాపం తెలిపిన మంత్రి, పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తూముల భుజంగరావు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు తల్లి తూముల పొన్నమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. కాగా ఆమె భౌతికకాయానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, టీపీసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నారు.

కారల్ మార్క్స్ 14వ వర్ధంతి సభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని శ్రామిక భవనంలో గురువారం కారల్ మార్క్స్ నూట నలభై వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) సీనియర్ నాయకుడు కాకి అజయ్ కుమార్ మాట్లాడుతూ 160 సంవత్సరాల క్రితం వ్రాసిన మార్క్సిజన్ అదొక సైన్స్ అని అదొక ఫిలాసఫీ అన్నారు. కారల్ మార్క్స్ సిద్ధాంత వేత్త గొప్ప మానవతావాది విశ్వ మానవాళిని ప్రేమించిన గొప్ప వ్యక్తి అన్నారు. జీవితాంతం కార్మిక శ్రామిక వర్గం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేశ్వరావు, గురువయ్య, పెదనాగేశ్వరరావు, చిన్న నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. వేసవికాలం ఎండల దృష్ట్యా మార్చి 15వ తేదీ నుండి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ల యజమాన్యాలు పాఠశాలను ఒక పూట మాత్రమే నడిపించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి ఏమీ పట్టించుకోకుండా పట్టణంలోని కొన్ని పాఠశాలలో యధావిధిగా ఉదయం సాయంత్రం రెండు పూటలా పాఠశాలలను నడుపుతూ పాఠశాలలోనే చిన్న పిల్లలకు ఇబ్బందులను కలిగిస్తున్నారు. ఈ విషయం మండల ఎంఈఓకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రయివేట్ పాఠశాలల యజమానాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలం కొలనుపాక మధిర గ్రామమైన రాజనగరంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ సుశీల దేవి సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గురువారం వృద్ధులకు 100 చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంపత్ పద్మావతి వృద్ధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాదిరోజు కవి సమ్మేళనం

డీఎంటీ ట్రస్ట్ కోశాధికారి మాటూరి బాలరాజు

నవతెలంగాణ - భువనగిరి

స్వాతంత్ర్య సమరయోధులు దుంపల మల్లారెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 22న ఉగాదిరోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమ కాలీన సామాజిక అంశాలపై. కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి మాటూరి బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమి, భుక్తి .వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారన్నారు. కవి సమ్మేళనంలో జిల్లాలోని కవులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్ రాజీనామా చేయాలి

- పేపర్ లీకేజీపై సీబీసిఐడీతో సమగ్ర విచారణ జరిపించాలి
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ చైర్మెన్ తక్షణమే రాజీనామా చేయాలని, సిట్‌తో కాకుండా సబీసీఐడితో విచారణ జరిపించాలన్నారు. పేపర్ లీకేజీ,చైర్మెన్,కార్యదర్శి, కమిషన్ సభ్యుల బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందనిన్నారు. కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్లలో డ్యూటీ చేసే వ్యక్తులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో,యూజర్ ఐడీ,పాస్ వర్డ్ లు వారి చేతికి ఎలా వచ్చాయో, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్ కుమార్ , నెట్వర్క్ మేనేజర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డి ల పాత్రపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహూల్,చింతల శివ, పట్టణ నాయకులు నెలిగొండ సాయి,చిట్యాల విగ్నేష్ ,హరీష్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మహిళలు ఆర్థికాభివృద్ధితో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా సంరక్షించుకోవాలని, మహిళ ఆరోగ్యంతోనే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం జిల్లా మహిళా సమాఖ్య కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు వివిధ రంగాలలో రాణించాలని, ముఖ్యంగా ఆర్థికాభివృద్ధితో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా సంరక్షించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యంతోనే వారి కుటుంబ శ్రేయస్సు ఉంటుందని అన్నారు. జిల్లాలో బ్యాంకులు మహిళల ఆర్థిక అభ్యున్నతికి కావలసిన ఋణ సౌకర్యం అందిస్తున్నందున స్వంత అవసరాలకు కాకుండా వ్యాపార రంగాల వైపు తమ దృష్టి సారించాలని, ఆర్థిక స్వాలంబన సాధించాలని, జిల్లాలో ఎన్‌పీఏ మొండి బకాయిలు కేవలం ఒక శాతం లోపే ఉన్నందున బ్యాంకర్లు కూడా మీ ఇష్టమైన రంగంలో రుణ సౌకర్యం అందిస్తాయన్నారు. కుటుంబ ఆరోగ్యం కోసం ప్రతి మహిళ తమ ఇళ్లలో కూరగాయలు, ముఖ్యంగా ఆకు కూరలు తగిన శ్రద్ధతో పెంచాలని సూచించారు. అలాగే హైదరాబాదుకు జిల్లా దగ్గరగా వున్నందున పుట్టగొడుగుల పెంపకాన్ని భారీ ఎత్తున చేపట్టాలని, ఇది పౌష్టిక గుణాలు కలిగి వున్నందున మంచి మార్కెట్ సౌకర్యం ఉంటుందని అన్నారు. సమాఖ్యల నిర్వహణలో కలిగే లోటుపాట్లు, వ్యాపార లాభ నష్టాలు, పొదుపు, ఋణాలపై ప్రతి నెలా చర్చించడం, లోపాలను ఎదుర్కొనే విషయాలపై సూచనలు, సలహాలను అందజేశారు.



కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే ...

రైతులకు 2 లక్షల రుణమాఫీ

- ధరణి సమస్యలను పరిష్కరిస్తాం
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో భువనగిరి జోడయాత్రలో భాగంగా పలు వార్డులో పర్యటించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేదలకు సొంతింటి నిర్మాణానికి 5 లక్షల సాయం , గృహ అవసరాలకు వాడుకునే వంటగ్యాస్ సిలిండర్ 500 , ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారం, రైతుబంధు కౌలు రైతులకు వర్తింప చేస్తాం, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం, దళిత గిరిజనులకు పోడు భూములు అసైన్ భూముల పట్టాలను క్రమబద్ధీకరిస్తాం. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భారతీయ చేసి ఉద్యోగ క్యాలెండర్ అమర చేస్తాం, పంటలు నష్టపరిహారం అంచనా వేసి పరిహారం అందించి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే ఎ రోజు అసెంబ్లీలో నియోజవర్గ సమస్యలపై మాట్లాడలేదని, మూసి ప్రక్షాళన, ఎయిమ్స్ ఆసుపత్రికి వైద్య సేవలు తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలం చెందాడని ఆరోపించారు. బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జోడోయాత్ర స్ఫూర్తితో ఆయన అడుగుజాడలో, ఆయన స్ఫూర్తితో భువనగిరి నియోజకవర్గం లో జోడో యాత్రకు



శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బిస్సుకుంట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కోట స్వామి, నాయకులు కుక్క దువ్వు సోమయ్య, కౌన్సిలర్లు , పట్టణ నాయకులు పాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధికి పభుత్వం పెద్దపీట

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

గ్రామాలను అన్నిరంగాలలో సమగ్రా అభివృద్ధి పర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వర్కటపల్లి, గొల్లేపల్లి, మొగిలిపాక గ్రామాలలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణా రెడ్డి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాళ్లను ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. గోకారం,జాలుకాల్వ, గొల్లేపల్లి గ్రామాలలో దివిస్ లేబరేటరీ వారి సౌజన్యంతో నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలను సర్వతో ముఖాభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని, కేసీఆర్ ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలతో ప్రజలకు మరింత భరోసా కలుగుతుందని తెలిపారు. గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్ నర్సింహ, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,సర్పంచులు గూడూరు శివశాంత్ రెడ్డి,ముద్దసాని శశికలా రెడ్డి, తుర్కపెల్లి మాధవి సురేందర్, మీసాల శేఖర్, మద్దెల సందీప్, ఎంపిటిసి లు తుమ్మల వెంకట్ రెడ్డి, బెలిద సునీత నాగేశ్వర్,నాయకులు పడమటి మమత నరేందర్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,మొగుళ్ల శ్రీనివాస్,కీసర్ల సత్తిరెడ్డి, దేగల పాండు,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైపులను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మూసీ నది కింద ధర్మారెడ్డిపల్లి కాలువకు అడ్డంగా వేసిన పైపులను వెంటనే తొలగించి, కాలువ తూముకు గేటు ఏర్పాటు చేయాలని గోకారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ మూసీ నది కింద ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా సంగెం, వర్కట్ పల్లి,గోకారం గ్రామాలలోని వేల ఎకరాల భూమిలో వ్యవసాయాన్ని సాగు చేసేందుకు నీరు అందిస్తూ, గోకారం రామసముద్రం చెరువు గుండా ప్రక్క నియోజకవర్గంలోని వేల ఎకరాలకు సాగు నీరు అందేంచి కాలువ ఇదన్నారు. ఇంత ప్రాధాన్యం కల్గిన ఈ కాలువకు ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకరిద్దరు రైతుల ప్రయోజనం కోసం కాలువకు అడ్డంగా పైపులు వేశారన్నారు. తద్వారా రైతంగానికి సరిపడ నీళ్ల రావడం లేదని అందువలన చేతికి వచ్చిన వరి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి కవిడే సురేష్, మాజీ సర్పంచ్ సిరిపంగి శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ పబ్బు నారాయణ,సీపీఎం నాయకులు నారి రామస్వామిచెర్క వెంకటేష్,జంగయ్య,నల్లగంటి ముత్యాలు,మందుల యాదయ్య,కొండే నర్సింహా, నల్లగంటి యాదగిరి, పబ్బు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మీడియా ప్రతినిధిగా గొంగిడి సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు సునీత మహేందర్ రెడ్డిని నియమిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు పంపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ జాతిపిత సీఎం కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా సునీత పూల బోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మీడియా ప్రతినిధిగా ఎంపికైన సునీతకు పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

గుట్ట హుండీ ఆదాయం రూ.2కోట్లా 55 లక్షలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30 రోజుల హుండీలను గురువారం లెక్కించారు. అందులో నగదుగా రూ.2కోట్ల55 లక్షలా 8399 వచ్చింది. 91 గ్రాముల మిశ్రమ బంగారం, నాలుగు కేజీల 650 గ్రాముల మిశ్రమ వెండి లభ్యమైనది. దీంతోపాటు విదేశీ కరెన్సీ అమెరికా 1343 ,యూఏఈ 95 ,ఆస్ట్రేలియా 55 ,కెనడా 140 ,ఓమన్ 200 ,మలేషియా 10 ,భూటాన్ 21 ,క్వార్టర్ 12 ,సింగపూర్ 8 ,ఇంగ్లాండ్ 25 ,యూరో 60 లభ్యమయ్యాయి.

నిత్యాదాయం 12.51 లక్షలు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి గురువారం ఒక్కరోజు ఆదాయం 12 లక్షలా 51 వేల 764 లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



ఎల్ఓసీ పత్రం అందజేత

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన జక్కుల సరితకు మంజూరైన రూ. లక్ష ఎల్ఓసీ పత్రాన్ని గురువారం నార్కట్ పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, నాయకులు కునూరు ముత్తయ్య పున్న వెంకటేశం, బత్తుల వెంకటేశం, కోళ్ల కిషన్, బండ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వెంకటపాపిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో మాల పోచమ్మ దేవాలయానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి 100 బస్తాల సిమెంటు పంపిణీ చేయడంతో గురువారం పండుగ సందర్భంగా మాల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దార జోగయ్య, బాలస్వామి, రంగయ్య ,అశోక్ ,సురేష్ ,యాదగిరి ,చంద్రయ్య, దశరథ ,నర్సింగరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో

కంటి వెలుగుకు ప్రత్యేక స్థానం

- మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కంటి వెలుగు కి ప్రజలలో ప్రత్యేక స్థానం ఏర్పడిందని ఆమున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం ఆయన పట్టణకేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కంటి వెలుగులో తమ కండ్లను పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దైవచింతనతో మానసిక ప్రశాంతత

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరురూరల్

దైవ చింతనతో మనిషికి మానసిక ప్రశాంతత అవసరమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో పోచమ్మ దేవాలయ ప్రారంభోత్సవానికి వారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకతీతంగా కలిసికట్టుగా పనిచేసి గుడి నిర్మాణం చేపట్టినందుకు దేవాలయ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుడి నిర్మాణానికి ఒక లక్ష 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య ,మాజీ పాల సెంటర్ చైర్మన్ దశరథ, నాయకులు దార జోగయ్య, బాలస్వామి ,సురేష్, నర్సింగరావు, యాదగిరి ,వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



'గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో అభివృద్ధి కుంటు'

నవతెలంగాణ-చౌటుప్పల్



సంవత్సరం నుంచి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతోనే అభివృద్ధి కుంటుపడిందని పలువురు సర్పంచ్‌లు తెలిపారు. గురువారం చౌటుప్పల్ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్తు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



మునుగోడును అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్రంగా అభివృద్ధి పరచడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 57 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా. పుట్టపాక గ్రామంలో 24 మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం వల్లే మునుగోడు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి అందుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.40 కోట్ల తో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చౌటుప్పల్ లో ఇప్పటికే డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా సీసీరోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్,సింగిల్ విండో చైర్మెన్లు జక్కిడి జంగారెడ్డి,దోడ యాదిరెడ్డి, పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత, తహసీల్దార్ శ్రీనివాసరాజు,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమం కోసం సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



న్యాయవాదుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ కోరారు. గురువారం చౌటుప్పల్ కోర్టులో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 13న ఆవిర్భవించి నేటికి 42 సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు న్యాయవ్యవస్థ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించినట్టు తెలిపారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన న్యాయవాదులకు పదివేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలన్నారు. వివిధ కోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని కోరారు. న్యాయ వ్యవస్థ పరిరక్షణ కోసమే ఐలూ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జెల్ల రమేశ్, నాయకులు మక్తాల్ నర్సింహా, ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, చౌటుప్పల్ కోర్టు న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేశ్, మర్రి స్వామి, మహిపాల్‌రెడ్డి, బడుగు శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న దీక్షలు గురువారం 219వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి కలకుంట్ల కొమురయ్య, బండరిరాజు, బందెలయదగిరి, కటకంనగేష్, కటకంగణేష్, శ్రీనివాస్, కొన్నపోచయ్య, తుంగబలరాజు, బొమ్మనరేష్ సిద్ధిరాములు లెల్లెపటిపాపిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద

ప్రయివేటు పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ప్రయివేటు పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ప్రయివేటు పాఠశాలల యాజమానులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఈ నెల 31 వ తేదీ లోగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ స్కీము ఒకటవ తరగతి, ఐదవ తరగతి విద్యార్థులకు వర్తింస్తుందని, జిల్లాకు ఒకటవ తరగతి డే స్కాలర్స్‌కు 22 సీట్లు, 5వ తరగతి రెసిడెన్షియల్‌కు 22 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఫీ- రీయింబర్స్ మెంట్ కింద ఒకటవ తరగతికి 28 వేలు, 5 వ తరగతి రెసిడెన్షియల్ కు 42 వేలు చెల్లించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి, ప్రైవేట్ పాఠశాల యజమానులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కంచె ఏర్పాటు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి అనుకోని శ్రీ కనకదుర్గ ఆలయం నుండి

సంతోష్ నగర్ మీదుగా కొలనుపాక రోడ్డు, సిద్ధిపేట వైపు వెళ్లే వాహనాలు, వెళ్లే క్రమంలో మూలమలుపు వద్ద వ్యవసాయ భావి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో పలుమార్లు నవ తెలంగాణ దినపత్రిక వార్తలు ప్రచురించడం, సోషల్ మీడియాలో ప్రమాదాల నివారణ కోసం ముళ్లకాంచవేయాలని, సంబంధించి వాట్సాప్ లో పోస్టులు వైరల్ అయ్యాయి. దీంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ సిబ్బంది ప్రమాదాల నివారణ కోసం, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గురువారం బావి వద్ద కంచె ఏర్పాటు చేయడంతో పాటు , కడీలు నాటారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ దినపత్రికకు , పురపాలక సంఘ అధికారులకు పలువురు వాహనదారులు , పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి, పురపాలక సంఘం సూపర్వైజర్ ఎలుగల శివ, పురపాలక సిబ్బంది వెంకటయ్య , ఎల్లయ్య ,నరసయ్య , పరశురాములు ,చిన్న రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీలను గురువారం మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెంచికల్పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులుగా సిలువేరు నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా బాల్దం మహేష్, ప్రధాన కార్యదర్శిగా సుబ్బారు సిద్దులు, వీరవెల్లి రేగు శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా సర్దార్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంటేరు రాజిరెడ్డి, బండ సోమారం గ్రామ శాఖ అధ్యక్షులుగా మజ్జిగ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసారం నరసింహ, ప్రధాన కార్యదర్శిగా మానుపురి సంతోష్, గౌస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా గడసందుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా భూషబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శిగా పాక మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ కోర్ కమిటీ సభ్యులు వల్లందాస్ ఆదినారాయణ, చిక్కుల వెంకటేశం, నానం కృష్ణ, గడ్డమీది స్వామి, పిన్నం రాజు, తంగళ్ళపల్లి శ్రీనివాస చారి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్, విటల్ వెంకటేశం, మైలారం వెంకటేశం, పాక వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ద ఐలయ్య, దంతూరి ఇస్తారు, మందడి శంకర్ రెడ్డి, జువ్వగాని శ్రీధర్ గౌడ్, రేగు అంజయ్య, ఉప సర్పంచ్ జార్జ్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన గూడూరు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గురువారం గూడూరు నారాయణరెడ్డి న్యూ ఢిల్లీ లో కేంద్ర రవాణ, రహదారుల శాఖ మంత్రి నితీష్ గడ్కరీ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో రీజనల్ రింగ్ రోడ్డు లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ అభివృద్ధి లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రీజనల్ రింగ్ రోడ్డు లను మంజూరు చేసినప్పటికి రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ నాయకుల స్వలాభం కోసం ట్రిబు ల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులను ఇబ్బందులు పెడుతుందని,వారికి న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని పల్లె దావకాన డాక్టర్ సుప్రియ అన్నారు. గురువారం మండలంలోని మందనపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ పెద్ద లక్ష్మి ,ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ ,ఏఎన్ఎం జయమ్మ, మాజీ పాల సెంటర్ చైర్మన్ నారి వీరస్వామి ,పంచాయతీ కార్యదర్శి మహేందర్ ,ఆశ వర్కర్లు లక్ష్మి ,విజయ ,కమల ,సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పీఎంకేవీవై ద్వారా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల లో జిల్లాలోని యువతి యువకులకు ఉచిత శిక్షణ ద్వారా వివిధ పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బి.హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేట్, డాటా ఎంట్రీ ఆపరేటర్ కి పదవ తరగతి ఆపై చదివిన యువతీ యువకులు, 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు, సోలార్, ఇన్ వీలర్, ఎలక్ట్రికల్, అసిస్టెంట్ టెక్నీషియన్, స్ట్రీట్ లైట్ ఇన్స్టాలేషన్ అండ్ మెయింటెనెన్స్, ప్లంబర్ జనరల్ కోర్సులలో ప్రవేశానికి పదవ తరగతి ఆపై చదివిన యువతీ యువకులు, 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ప్లంబర్ జనరల్ కోసం 8 వ పదవ పదవ తరగతి ఆపైన చదివిన యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు. ఉచిత శిక్షణ, నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్, అడ్వాన్స్ టెక్నాలజీ పై శిక్షణ, ఎన్ ఎస్ డి సి సర్టిఫికెట్లు జారీ చేస్తుందన్నారు. ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ప్రముఖ కంపెనీలు,పరిశ్రమల నందు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఉపాధి అవకాశాల్లో శిక్షణ పొందే అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్, చదువుకున్న సర్టిఫికేట్ జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్, బయోడేటా పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు వెంట తీసుకొని ఆలేరు ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు 9 866843920 ,90100 812 3 6 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువకునికి పరామర్శ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ కుమారుడిని హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్, మదర్ డైరీ, నార్మూల్‌చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఆస్పత్రి వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలోఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భార్యాభర్తలకు పెన్షన్

- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి
- హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-నిడమనూరు



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భార్యభర్తల ఇద్దరికీ పెన్షన్ అందిస్తామని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తుమ్మడం గ్రామంలో హత్ సే హత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా యడవెల్లి రంగశాయి రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో డొంక రోడ్లు ఉన్న ప్రతీ గ్రామానికి తారు రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులకు నడ్డి విరుస్తున్నారన్నారు. కేసిఆర్ అవలంబిస్తూ తీరుని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, భాస్కర్ నాయక్, మండల అధ్యక్షుడు అంకతి సత్యం, ముంగి శివ, మారయ్య, గంగుల శ్రీను, సర్పంచ్ కోటమ్మ, సైదులు, పొల్యాయి దేవదానం, పోతుగంటి కోటయ్యా, సిద్దవంగు సైదులు, కందుకూరి విఫ్లవ్, ప్రశాంత్, ఎల్లయ్య తదితులున్నారు.

ప్రభుత్వ విప్ సునీతకు సన్మానం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, సీఎం కేసీఆర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య మినిస్టర్ క్వార్టర్స్ లోని ఎమ్మెల్యే గొంగిడి సునీత నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని స్థానికులు బందెల సుభాష్ మండల కేంద్రంలో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పోచమ్మ వాడ, శాంతినగర్ కాలనీలో నల్లల ద్వారా నీళ్ల రాక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో వేసిన మిషన్ భగీరథ పైపులైన్లు అలంకారప్రాయంగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. మనిషికి అందాల్సిన సగటు లీటర్ల నీరు కూడా అందడం లేదని, రోజువారి మున్సిపాలిటీ ద్వారా సరఫరా అయ్యే నీరు రావడం లేదని పేర్కొన్నారు.

అద్దాలు పంపిణీ

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

మండల కేంద్రంలో గురువారం సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో గత డిసెంబర్‌లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన వారికి సంస్థ అధ్యక్షులు బొట్ల సంపత్, బీజేపీ నాయకులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్ తో కలిసి 70మందికి కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బడుగు జహంగీర్, కమిటీకారి కృష్ణ, పులిపలుపుల మహేష్, కళ్లెం రాజు,పగడాల శ్రీనివాస్, కంతుల శంకర్,సఘమిత్ర సేవా సమితి సభ్యులు చిన్నం స్వామి, చంద్రగిరి వెంకటేష్, కుడికల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో మత్స్యగిరి లక్ష్మినర్సింహ స్వామి దేవస్థాన చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భువనగిరి శాసన సభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బిమానబోయిన భిక్షపతి,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్ పాల్గొన్నారు.

రవీందర్ గౌడ్‌కు నివాళులర్పించిన మాజీ ఎంపీ

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షులు పొన్నగాని రవీందర్ గౌడ్ ప్రమాదవశాస్తూ తాటి చెట్టు పై నుండి పడి ఇటీవల మృతి చెందాడు. గురువారం మండలంలోనిక్యాపురం గ్రామంలో రవీందర్ గౌడ్ దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి నాయకులు గజరాజు కాశీనాథ్, నాతి భిక్షపతి, దయ్యాల కుమార్, ఉప్పలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నా పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

టీఎస్‌పీఎస్‌సీ పోటీ పరీక్షల ప్రశ్న పత్రాలు లీకేజీ వ్యవహారపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లికేజి వ్యవహారం పై ప్రభుత్వం మౌనంగా ఉంటుందన్నారు. ఉద్యోగ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు.లేని పక్షంలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఉప్పలయ్యను పరామర్శించిన పడాల

నవతెలంగాణ -ఆలేరు

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు శంకర్ తండ్రి ఉప్పలయ్య ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుంటున్న విషయం తెలుసుకున్న బీజేపీరాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- అడ్డగూడూర్

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. కిషోర్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి ,జిల్లా సెక్రటరీ , చౌళ్ల రామారం గ్రామ సర్పంచ్ నిమ్మగొటి. జోజి , మండల టౌన్ అధ్యక్షులు పూల పెల్లి సోమిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమన్న , వల్లంబట్ల రవీంద్రరావు, ననుబోతు సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సొంటెం ప్రవీణ్ ,పరమేష్,మధు, ప్రకాష్,సాయి ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చేతి కర్రలు పంపిణీ

నవ తెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు 160 మందికి చేతికర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీలదేవి , మమత, గ్రామ సర్పంచ్ పంబకరుణాకర్, ఎంపీటీసీల్యాగల శ్రీలత, హరినాథ్, చిగుళ్ల లింగం, వార్డు సభ్యులు. సుమన్, మహేశ్ ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ మిల్లుల తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని మహేంద్ర ఆయిల్ మిల్ ఇతర నూనె మిల్లులు, మోర్ సూపర్ మార్కెట్, ఇతర కిరాణా అండ్ జనరల్ స్టోర్స్‌ని నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి ఆకస్మికంగా గురువారం తన సిబ్బందితో తనిఖీ చేశారు. మహేంద్ర ఆయిల్ మిల్లులో అనుమానాస్పదంగా కనిపించిన పలు పల్లి నూనె, పామాయిల్ నూనెలను తనిఖీ చేసి వాటిని ల్యాబ్ పరీక్షల నిమిత్తం నాణ్యత ప్రమాణాలు సరిగా ఉన్నవా లేవా అని నమూనాలు సేకరించి ఫుడ్ లాబరేటరీకి తరలించారు. నూనె మిల్లు యాజమాన్యానికి పరిశుభ్రమైన వాతావరణంలో నూనె వ్యాపారం చేయవలసిందిగా, మరియు కల్తీ లేని నాణ్యత ప్రమాణాలకు సరిపడే నూనె మాత్రమే ప్రజలకు అమ్మవలసిందిగా సూచిస్తూ అక్కడ పని చేసే సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలకు లోబడి మాత్రమే అమ్మకాలు నిర్వహించాలని తగిన సూచనలు జాగ్రత్తలు ఇవ్వడం జరిగింది. అలాగే మోర్ సూపర్ మార్కెట్, ఇతర దుకాణాలలో కొన్ని అనుమానాస్పద ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించారు. వాటిని వేదిక ఆధారంగా కల్తీ అని నిర్ధారణ అయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌తో పాటు ఆఫీసు సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

అక్రమ నియామకాలను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పురపాలక కార్యాలయంలో అక్రమ పద్ధతిలో నియమించిన సిబ్బంది నియామకాలను రద్దు చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త వంటేపాక అంబేద్కర్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ గ్రామపంచాయతీలో 102 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు సహ చట్టం ద్వారా రుజువైందన్నారు. నకిరేకల్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత 22 మంది అదనంగా నెలవారి వేతనాలు పొందుతున్నట్లు అదే చట్టం ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. పురపాలక కార్యాలయానికి అదనపు సిబ్బంది అవసరమైన, సేవలందిస్తున్న సిబ్బంది సేవలను పొడిగించాలన్న జీవో నెంబర్ 13 ను అనుసరించి ఉన్నత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉందన్నారు. అనర్హులను రహస్యంగా 22 మందిని అక్రమ పద్ధతిలో నియమించినట్లు తెలిపారు. నియమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్వాతంత్ర్య పోరాట విలువలను తెలియజేయడానికే యువ ఉత్సవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై జిల్లా స్థాయి యువ ఉత్సవ్- భారతదేశం ఏ 2047 అను కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ నల్లగొండలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిధులుగా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్త, స్టేట్ డైరెక్టర్ ఎన్వైకేస్ విజయరావు, యువజన, క్రీడా అధికారి మక్బుల్ అహ్మద్, పర్యావరణ వేత్త సురేష్ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కంచర్ల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమానికి ముందు ప్రతి ఈవెంట్‌కు మొదటి, ద్వితీయ, తృతీయ, నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేస్తారని తెలిపారు. భారత దేశ పౌరుల కర్తవ్య భావం అనే అంశంపై యంగ్ ఆర్టిస్ట్ టాలెంట్ హంట్- పెయింటింగ్, యువ రచయితల టాలెంట్ హంట్, పద్యము, ఫోటోగ్రఫీ టాలెంట్ హంట్, వక్తృత్వ టాలెంట్ హంట్, కల్చరల్ ఫెస్టివల్,గ్రూప్ ఈవెంట్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఉమ్మడి నల్గొండ 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ సభ్యులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని తోపుచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పది మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నాపత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చాపల శ్రీనివాస్, ఉపాధ్యాయులు జాఫర్, రామకృష్ణ, రాంబాబు, రాము, బీ.వెంకన్న, గౌస్ బేగ్, ఎల్.వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన మర్రిగూడ మండలం రామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వురే భూపతయ్యకు గురువారం చండూరు మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి 2 లక్షల రూపాయల ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, వట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

నవతెలంగాణ-చింతపల్లి

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కాంగ్రెస్ టీపీసీసీ మెంబర్ కేతావత్ భిల్యా నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం లోని కుర్మేడు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి వనవాస జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్ నాయక్, గడిగ లింగం గౌడ్, మోహన్, జైపాల్ నాయక్, నాగరాజు,శివ, ప్రసాద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి ఉదారతను చాటుకున్నారు.మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన లపంగి రత్నం, శ్రీలత కుమారుడు చిన్ను గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యతో హైదరాబాద్ కొత్తపేట పారామిత ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఆయన గురువారం ఆస్పత్రికి వెళ్లి, చిన్ను కు అయినా ఒక లక్ష రూపాయల పూర్తి వైద్య ఖర్చులు చెల్లించి, ఖర్చుల నిమిత్తం వారి తల్లిదండ్రులకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సరిపంగి శ్రీనివాస్, లపంగి అనంతం, యాకోబు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా బాగా చదువుకునేందుకు పదో తరగతి విద్యార్థులకు ఆయుష్ న్యూట్రిషన్ కిట్లను మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ పంపిణీ చేశారు. గురువారం స్థానిక పురపాల సంఘంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు తూర్పుపల్లి ఆయుర్వేదిక్ యునాని సెంటర్ వారి ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఊర్మిళ, డాక్టరు ఫరూక్, మహారాజ్ షహీన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతల సహకారం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని దుగ్యాల గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదర్శ పాఠశాలలో గండూరి మార్కండయ్య సతీమణి సునీత స్మారకార్థం నిర్మించిన కళావేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నన్నారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో చదివి చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు, దాతలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించి, పేద విద్యార్థుల చదువుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వై .వల్లప రెడ్డి, మండల విద్యాధికారి తరి రాము,సర్పంచులు ఎన్.జయమ్మ లచ్చి రెడ్డి,కే.శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జెల్లా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంగ మల్లేష్, నాయకులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, తెర సత్యనారాయణరెడ్డి, పరమేష్ యాదవ్ ,అరవపల్లి నరసింహ, యాదగిరి, రేతినేని ముత్యంరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి : ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, నాంపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఎడుదొడ్ల రవీందర్ రెడ్డి,యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,బి.సి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి,మాస భాస్కర్,నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, చింతకుంట్ల విజయ్ పాల్గొన్నారు.



మండల అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండల అభివృద్ధికి రాజకీయాలతీతంగా సహకరించాలని ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, డ్రెయినేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించి మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి నిజమైన అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో విద్యుత్ కొరత లేకుండా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో కొంత భాగం మున్సిపాలిటీ వారు కేటాయించాలని ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలపకుండా నిరాకరించారు. కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్, జెడ్పీటీసీ తిప్పన విజయ్ సింహారెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



ఐకేపీ వీఓఏల ధర్నా

నవతెలంగాణ-మర్రిగూడ

ఐకేపీ వీఓఏల ఆధ్వర్యంలో గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, గ్రామ సంఘాలతో సంబంధం లేకుండా సెర్ప్ నుండి 26 వేల కనీస వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. అర్హులైన వీఓలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, 10 లక్షల సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయితగోని గోపాల్, పగిళ్ల పురుషోత్తం, చంద్రకళ, మానస, పద్మ, విజయ, సునంద, జ్యోతి, కవిత బుగ్గయ్య, సిరియాల, భాగ్యలక్ష్మి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

జీడీఏ ట్రైనింగ్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఆస్పత్రులలో నర్సుల కొరత తీవ్రంగా ఉన్నందున వీడీఎస్ అందిస్తున్న జీడీఏ ట్రైనింగ్ ప్రోగ్రామును సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని డాక్టర్ ఎస్.శ్రీనిధి అన్నారు. గురువారం పట్టణంలోని దొడ్డి అశోక్ కాంప్లెక్స్‌లో ఇస్ వే కన్స్ట్రక్షన్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో వీడీఎస్ ఆధ్వర్యంలో 20 మంది జనరల్ డ్యూటీ నర్స్‌కు అసిస్టెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకరాచారి, వీడీఎస్ వైస్ ప్రెసిడెంట్ రామ్‌రెడ్డి, ప్రతినిధులు సిహెచ్.ప్రవీణ్, ఎల్. భాష, పొట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస శుభమస్తు కల్యాణం కానుక పంపిణీ

నవతెలంగాణ-వేములపల్లి

శ్రీ శ్రీనివాస శుభమస్తు కల్యాణ కానుక పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేరపాక మౌనిక అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ చలి చీములపాలెం గ్రామంలో బొల్లెపల్లి సైదులు, శ్రీదేవి కుమార్తె బొల్లెపల్లి వైష్ణవికి శుభమస్తు కల్యాణ కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో బీఎల్ఆర్ బ్రదర్స్ అందించే పెండ్లి కానుక పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ బ్రదర్స్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, ముత్యాల రవి, చెన్నబోయిన శ్రీ లక్ష్మి, శ్రీనివాస్ చెన్నబోయిన వెంకన్న, ఈర్ల మంగయ్య ,ఈర్ల వీరబాబు, జంగిలి సైదులు, సబ్బు లింగారెడ్డి, ముత్యాల సతీష్ ,వీరబాబు, పేరపాక భాస్కర్, మల్లెబోయిన కిరణ్, బోల్లేపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

నేడు హాస్పిటల్‌ను ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రపంచంలో ఎంతో మంది కోట్లకు పడగలెత్తుతున్నారు. కానీ జన్మభూమికి సేవ చేయాలన్న కొంతమందికే కలుగుతుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో సేవలందించే కొందరిలో రైతు, వ్యాపారవేత్త నూకల వెంకట్‌రెడ్డి తాను పుట్టిన ఊరికే సేవ చేయాలనుకుని నూకల వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా గ్రామప్రజలకు ఉచిత వైద్య సేవలందించేందుకు మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో ఆస్పత్రి నిర్మించారు. ఆస్పత్రి స్థలం విలువ రూ.25లక్షలు, నిర్మాణానికి రూ.50లక్షలు, రూ.10లక్షలతో ఆధునిక పరికరాలు, మందులు, ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్, సిబ్బంది తదితర వ్యయం అంతా కలిపి కోటి రూపాయలు. రోజు పది గంటలు వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆస్పత్రిని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఈ నెల 17న ప్రారంభిస్తారని ట్రస్టు బాధ్యులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి మన్నెం రంజిత్ సహకారం

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని గుంటిపల్లి పంచాయతి పరిధిలోనీ జంగాలవారిగుడెంలో నూతనంగా నిర్మిస్తున్న రామాంజనేయ దేవాలయానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులూ మన్నెం రంజిత్‌యాదవ్ సుమారు రూ.40వేల విలువగల 60 సిమెంట్ బస్తాలను అందజేశారు. గ్రామస్థుల కోరిక మేరకూ అయన దేవాలయ అబివృద్ధికి కృషీ చేస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలకు సైతం గేటు సదుపాయం కల్పించడంతో గ్రామస్థులంతా అయనకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొబ్బ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సిరిసిల్ల మల్లయ్య, సైదిరెడ్డీ, వెంకన్న లక్ష్మయ్య, రాములు, యాదయ్యా, లతీఫ్ తదితులున్నారు.

దళితుల సమస్యలను వేంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నిడమనూరు

దళితులు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం వేంటనే పరిష్కరించాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి అన్నారు. గురువారం మండలంలోని శాఖాపురం గ్రామంలో ఆసంఘం అధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ చైతన్య సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా దళితులకు కేటాయించిన నిధులను దళితుల అభివృద్ధికి కేటాయించాలని కోరారు. దళిత వాడల్లో సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్ర బుక్‌లని గ్రామస్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోసాల శ్రీనివాస్, పోలేపల్లి ప్రసాద్, పోలేపల్లి ఎసు, కొండేటి కొండల్, పెరిక మహేష్, పోలేపల్లి ఈసాక్, నరసింహ, ఏర్పుల లావణ్య తదితులున్నారు.

వన బోనాలకు వెళ్ళిన ప్రజలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉగాది పండుగను పురస్కరించుకొని సాంప్రదాయం ప్రకారం గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామస్తులు వనభోనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు తమ పొలాల వద్ద చెట్ల కింద వంట వార్పు చేసి కుటుంబాలతో కలిసి వనభోజనాలు చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -అర్వపల్లి

మండలంలోని సూర్య నాయక్ తండా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ ప్రారంభోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుండాగాని సోమేశ్ గౌడ్ గ్రామ సర్పంచ్ లూనావత్ స్వాతి రవీందర్ నాయక్ , ఉప సర్పంచ్ లునవత్ సుజాత సంజీవ నాయక్, గౌరవ వార్డు సభ్యులు భూక్యా సుజాత సొమ్ములు నాయక్ , డేగవత్ బిక్షం నాయక్, లునవత్ బిక్కు నాయక్, గుగులోత్ అచ్చమ్మ, గ్రామ పెద్దలు డేగవత్ కృష్ణ నాయక్,బాణావత్ సంజీవ్ నాయక్, భూక్యా నర్సింహా నాయక్, గుగులోత్ హనుమా నాయక్, తదితరులు పాలుగోన్నారు.

కంటి వెలుగును సద్వినియోం చేసుకోండి

డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ- తుంగతుర్తి

కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవుని గుట్టతండ గ్రామపంచాయతీలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గుగులోత్ ఈరోజితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు దృష్టిలోపాల నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించిన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్,డాక్టర్ ఉదయ ప్రణవి,పి హెచ్ ఎన్ సైదమ్మ,హెచ్ ఇ ఓ సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్నయాదగిరి, చారి ఏఎన్ఎం రూప వార్డ్ మెంబర్లు ఆశా వర్కర్లు, గ్రామస్తులు భాస్కర్, సుమన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా రమేష్

నవతెలంగాణ- తుంగతుర్తి



తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఆకారపు రమేష్ నియమితులయ్యారు.గురువారం ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఆకారపు రమేష్ మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన మాజీ రాజ్యసభ సభ్యులు ఆకారపు సుదర్శన్ కు స్వయానా కుమారుడు. వారి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

విజయవంతంగా కంటి వెలుగు రెండో విడత

నవతెలంగాణ -నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ%శీ%ను, సూర్యాపేట జిల్లా,నేరేడుచర్ల మండలం బూరుగుల తండ గ్రామపంచాయతీలో ఎంపీడీవో శంకరయ్య, సర్పంచ్ రోజా నాగు నాయక్ ఎంపిటిసి వస్కుల మధురవాణిలు గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య అధికారులు సీతామహాలక్ష్మి, సూపర్డెంట్ అఖిల్, ఏఎన్ఎం సాక్షి,గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఆశ వర్కర్లు, వీబీకేలు పాల్గొన్నారు.

నూతన వధువుకి సామాగ్రి అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన నూర్ భాషా కు చెందిన పేదెంటి ఆడబిడ్డ షేక్. నసీమ వివాహం సందర్భంగా నూర్ భాషా బీసీ ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన జంటకు పదివేల విలువైన సామాగ్రిని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా మాట్లాడుతూ నూర్ భాషలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని వారు సూచించారు. ప్రతి పేదింటి నూర్ భాషాలను సంక్షేమం సంఘం తరపున ఆదుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ పీర్ సాహెబ్, జిల్లా నాయకులు షేక్ దాదావాలి, షేక్ సైదా , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం, అలీ షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

మండిగ ప్రతిష్టాపన

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

మేళ్లచెర్వు మండల కేంద్రంలోని కందిబండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ భూ నీలా సహిత స్వయంభు చెన్నకేశవ స్వామి దేవాలయంలో శిథిలావస్థకు చేరడంతో కందిబండ చెన్నకేశవ డెవలప్మెంట్ సొసైటీ వారు దేవాలయం పున: నిర్మాణం మొదలుపెట్టారు. అందులో భాగంగా గురువారం మండి (గడప) ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతిష్టాపన ఆచార్య శ్రీమాన్ బొర్రా వాసుదేవా చార్యులు మరియు యాజ్ఞికుల వారి శిష్యబృందం సమక్షంలో నిర్వహించటం జరిగింది. అందులో భాగంగా విశ్వక్సేన పూజ పుణ్యావచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 9 గంటల 28 నిమిషాలకు ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందిబండ చెన్నకేశవ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు అర్చకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముదిరాజ్ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషా బోయిన భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ ఎంపీటీసీ టీ రామయ్య, ముదిరాజ్ సంఘం నియోజకవర్గం కన్వీనర్ మూసి శ్రీనివాసరావు, సారగండ్ల సత్తయ్య, తొమ్మరబోయిన వీరబాబు, ఆర్లగూడెం మాజీ సర్పంచ్ అల్లి వీరబాబు, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు నాయిని మల్లయ్య, ముసి మట్టయ్య, యూత్ నాయకులు వి పూర్ణచంద్రరావు, పిట్టల లక్ష్మయ్య, ద్వారకుంట్ల ముదిరాజ్ యూత్ అధ్యక్షులు వేమ నారాయణ, మాజీ ఉపసర్పంచ్ బుయ్య గోవిందు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి
- తక్కెలపాడులో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి కోరారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వింజం రాజేందర్ ప్రసాద్, తక్కెలపాడు పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, ఆలగడప పిహెచ్సి డాక్టర్ మోహిద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి

నవతెలంగాణ-మునగాల

ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మునగాలలో అమ రజీవి పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. అనంతరం వృద్ధులకు, రోగులకు, వికలాం గులకు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత కాయల ఉపేందర్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవిక్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్, పీవీడీ ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, చిల్లంచర్ల ప్రభాకర్, చక్కా కిశోర్, అర్వపల్లి రామారావు, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



మునగాల

గరిడేపల్లి : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం



గరిడేపల్లి

మండల కేంద్రంలో వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం పొనుగోడు, కీతవారిగూడెం జెడ్పీ పాఠశాలలలో, మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సుమారు 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్కేలు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షులు ఓరుగంటి వీరస్వామి, కార్యదర్శి ఐ సురేష్, జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి ఈగ వెంకన్న, వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత, కార్యదర్శి కందిబండ, రమాదేవి కోశాధికారి పోలిశెట్టి రాధిక, మరియు సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, కార్యదర్శి పోలిశెట్టి నరసింహారావు, కోశాధికారి తోడుకునూరి శేఖర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఉప్పల భాస్కర్ రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామారావు, వాసవి క్లబ్ ఆర్సి వంగవీటి కోటేశ్వరరావు, రవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు బెలిదే భరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆయన జయంతి సందర్భంగా పాత మండల పరిషత్ కార్యాలయంలో ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉప్పల నవీన్, కోశాధికారి యాదా కిరణ్,రీజియన్ చైర్మన్ జగినీ


హుజూర్‌నగర్

ప్రసాద్, జోన్ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, గరినే శ్రీధర్,బెలిదే అశోక్,ఓరుగంటి పాండు, యాదా సురేష్,ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, గుడుగుంట్ల సాయి, నాగ అఖిల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ పోటీపరీక్షల పేపర్ లీకేజీ ఘటనలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దీపెందర్ మాట్లాడారు. పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహించి టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విద్యార్థి నిరుద్యోగుల జీవితాలకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మారోజు రాజ్‌కుమార్, యలిజాల రమేష్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.